మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




**52వ సీజేఐగా జస్టిస్ గవాయ్ నియామకం**

కేంద్రం నోటిఫికేషన్ జారీ › 7



**ఆర్బీఐ నుంచి 1,400 కోట్ల అప్పు**

ఈ నెలలో ఇప్పటివరకు రూ.4,400 కోట్లు › 6


బుధవారం WEDNESDAY 30.4.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 325 ‖ వెల (Price) రూ.6.50

అక్షయ తృతీయ

బుధవారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-36. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: తదియ పగలు 2-13 వరకు. నక్షత్రం: రోహిణి సాయంత్రం 4-17 వరకు. వర్జ్యం: ఉదయం 9-07 నుంచి ఉదయం 10-32 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 9-25 నుంచి రాత్రి 10-53 వరకు. రాహుకాలం: పగలు 12-13 నుంచి పగలు 1-48 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-47 నుంచి పగలు 12-38 వరకు. అమృతకాలం: పగలు 1-25 నుంచి పగలు 2-51 వరకు. పరశురామ జయంతి, బసవేశ్వర జయంతి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# వ్యవసాయ విద్యుత్తుకు మీటర్లు!

## సాగుకు శాశ్వతంగా ఉరి పెట్టేందుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం

రైతుబంధు ఎగ్గొట్టారు.. పెట్టుబడి సాయం కోసం అన్నదాతలు అప్పుల పాలయ్యేలా చేశారు..

ప్రాజెక్టులను పడావు పెట్టారు.. సాగు నీళ్లివ్వక పంటలు ఎండిపోయే దుస్థితికి తీసుకొచ్చారు..

సరిపడా ఎరువులు, విత్తనాలు ఇవ్వలేక.. చెప్పులు, పాస్ పుస్తకాలను క్యూలో పెట్టే స్థితికి దిగజార్చారు..

పంట కొనుగోళ్లను నిర్లక్ష్యం చేశారు.. ధర్నాలు చేస్తే తప్ప ధాన్యం కొనని దుస్థితి కల్పించారు..

ఇవన్నీ చాలవన్నట్టు.. రేవంత్ సర్కారు ఇప్పుడు రైతుల గుండెల మీద కుంపట్లు పెట్టేందుకు సిద్ధమైంది..

వ్యవసాయ విద్యుత్తుకు మీటర్లు పెట్టేందుకు అంగీకరించింది..

నాడు.. 'తల తెగిపడినా మీటర్లు పెట్టనివ్వను' అని గర్జించి.. రైతు ప్రయోజనాల కోసం రూ.25వేల కోట్లను కేసీఆర్ కాదనుకుంటే..

నేడు.. కేవలం రూ.6 వేల కోట్ల కోసం సీఎం రేవంత్ తలవంచారు. వ్యవసాయానికి శాశ్వతంగా ఉరిపెట్టే నిర్ణయం తీసుకున్నారు..



**రూ.6 వేల కోట్ల కోసం మీటర్లు పెడుతున్న రేవంత్ సర్కార్**

- ఫీడర్లకు మీటర్లు పెట్టాలని నిర్ణయం
- ఆర్‌డీఎస్‌ఎస్ స్కీంలోకి విద్యుత్తు సంస్థలు
- ఈఆర్సీకి సమాచారమిచ్చిన డిస్కంలు
- నాడు మీటర్లను అడ్డుకున్న కేసీఆర్
- రూ.25 వేల కోట్లు ఇస్తామన్నా బేఖాతరు
- 'తల తెగినా మీటర్లు పెట్టను' అన్న కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : 'ఇప్పుడు రైతులు సాగుకోసం ఎంత కరెంటు వాడుకున్నా అడిగేటోడు లేడు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వ్యవసాయ మోటర్లకు మీటర్లు వస్తయి. ముక్కుపిండి బిల్లులు వసూలు చేస్తరు'.. అని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసీఆర్ చేసిన హెచ్చరికలు నిజమయ్యాయి. ఇప్పటికే రైతుల ఉసురుపోసుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా వ్యవసాయ రంగానికి శాశ్వతంగా ఉరిపెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తుకు మీటర్లు బిగించాలని నిర్ణయించింది. మీటర్లు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్‌ఎస్)'లోకి తెలంగాణ డిస్కంలు ప్రవేశించనున్నాయి. ఈ స్కీంను రాష్ట్రంలో › 2వ పేజీలో



## పొంగులేటికి 'పవర్' కట్

- వరంగల్ భూభారతి అవగాహన సదస్సులో నిలిచిన విద్యుత్తు సరఫరా
- అధికారుల తీరుపై మంత్రి అసహనం
- ఫ్లెక్సీపై కనిపించని పోచంపల్లి ఫొటో
- ప్రొటోకాల్ ఉల్లంఘించిన అధికారులు
- వేదికపై దర్జాగా ఆసీనులైన కాంగ్రెస్ నేతలు
- తహసీల్దార్ రాజకీయ వ్యాఖ్యలు
- చురకలంటించిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి

› 6

# రైతులను భయపెట్టి.. భూములు కొల్లగొట్టి

## ఓట్లేసిన వారిని నిండా ముంచిన వకీల్‌సాబ్

## అసైన్డ్ భూముల్ని పట్టాగా మార్పిస్తానని హామీ

## మాటతప్పి ఆ భూములపైనే ప్రజాప్రతినిధి కన్ను

- ముందుగా అనుచరులతో భూముల కొనుగోలు
- పట్టా కాగానే కుటుంబసభ్యుల పేరిట మార్పిడి
- సందట్లో సడేమియాలా ప్రభుత్వ భూమికీ ఎసరు
- వందల ఎకరాల్లో వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు
- చౌదరిపల్లిలో వందెకరాలకు పైగా భూ మాయ
- సిద్దిపేట కలెక్టర్‌కు ఓ న్యాయవాది ఫిర్యాదు



రైతులే ఎక్కువ కబ్జాలో ఉన్న భూమిని సదరు ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులకు అమ్ముతున్నట్టుగా రాయించుకున్న ఒప్పంద పత్రం

'నాకు ఓట్లేయండి.. మీ అసైన్డ్ భూములను పట్టా భూములుగా మారుస్తా.. ఇంటికి జత ఎడ్లు ఇస్తా!' ఎన్నికల్లో ఓ జాతీయ పార్టీ నేత రైతులకు ఇచ్చిన హామీ ఇది! ఆ తర్వాత ఆయన ప్రజా ప్రతినిధి అయ్యారు.. ఇప్పుడు మరో మెట్టెక్కి హస్తినదాకా ఎది గారు. అయినా.. రైతులకు ఇచ్చిన హామీని మరిచిపోలేదు. రికార్డుల్లో లావణి పట్టాగా వచ్చే భూములు పట్టాగా మారిపో యాయి. కాకపోతే ఆ భూములు ఇప్పుడు రైతుల పేరిట లేవు! కొన్ని నాటకీయ పరిణామాలతో చివరికి రైతుల భూములు సదరు ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యుల పేరు మీదికొచ్చాయి. నిన్నటిదాకా పడావు పడిన ఆ భూములకు మాగాణి కళ వచ్చింది.. భూముల్లో ఉన్న ఓ చెరువు ఏకంగా కాలగర్భం లోనే కలిసిపోయింది.. వీటికి మించి ప్రభుత్వ భూమి కూడా తోడై వందెక రాలకు పైగా విస్తీర్ణంలో వ్యవసాయ క్షేత్రం వెలసింది. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదరపల్లిలోని సర్వే నంబరు 294లోని భూముల కథ ఇది!

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి మెదక్.. ఇప్పటి సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం చౌదర్‌పల్లి పరిధి లోని సర్వే నంబర్ 294లో 178.06 ఎకరాల భూమి ఉన్నది. 1952-53 రెవెన్యూ పహాణీ రిజిస్టర్ ప్రకారం ఇది రక్బ. ఇందులో మొదటి మూడు నంబర్లు.. 294/1లో 9.04 ఎకరాలు, 294/2లో 7.28 ఎకరాలు, 294/3లో 34.20 ఎకరాలు.. అంటే మొత్తం 51.12 ఎకరాల భూమి ఖరీజ్ ఖాతాగా నమోదై ఉన్నది. మిగిలిన 294/4 నుంచి 294/10 వరకు ఉన్న డివిజన్ సర్వే నంబర్లలో 126.28 ఎకరాలు (294/4- 17.27 ఎకరాలు, 294/5- 8.24 ఎకరాలు, 294/6- 1.23 › 5వ పేజీలో



## నిరుపేద ఇల్లు కూల్చివేత

- ఎమ్మెల్యే అనుచరుడి దౌర్జన్యం
- బుల్డోజర్‌తో ఇల్లు ధ్వంసం
- ఆ భూమి మీది కాదంట కదా అని గతంలో నాయిని ఫోన్
- విలపిస్తున్న బాధితురాలు

› 5



## తరుగు తీస్తున్నారని ఆత్మహత్యాయత్నం

- క్వింటాల్‌కు 10 కిలోలు కట్ చేస్తున్నారని రైతు ఆవేదన
- ములుగు జిల్లాలో ఘటన

› 5

## సర్కారుపై రైతుల కన్నెర్ర

- వడ్ల కొనుగోళ్ల జాప్యంపై ఆగ్రహం
- ధాన్యానికి నిప్పపెట్టి ఆక్రోశం
- 'వద్దురా నాయనా.. కాంగ్రెస్ పాలన' అంటూ రైతుల నినాదాలు

› 5

# త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ!

**టైమ్, టార్గెట్, మోడ్ ఆఫ్ యాక్షన్ ఇలా అంతా మీ ఇష్టం**

- సాయుధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ!
- సీడీఎస్ సహా త్రివిధ దళాల అధిపతులతో ప్రత్యేక సమావేశం
- ఉగ్రమూకలను చిత్తు చేయాలన్న ప్రజల డిమాండ్లతో నిర్ణయం
- వరుసగా ఐదోరోజూ సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడ్డ పాక్
- మోదీ అధ్యక్షతన నేడు భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ

› 7

### 48 పర్యాటక ప్రదేశాలు మూసివేత

- కశ్మీరులో మరిన్ని ఉగ్రదాడులు జరగొచ్చన్న నిఘా హెచ్చరికలతో భద్రతా దళాల అప్రమత్తం
- కశ్మీర్‌వ్యాప్తంగా యాక్టివేట్ అయిన స్లీపర్ సెల్స్
- స్థానికేతరులే లక్ష్యంగా దాడులకు ఐఎస్ఐ కుట్ర

# అబద్ధాల వరద!

**ఎన్‌డీఎస్‌ఏ నివేదికపైనా రాజకీయమే!**



- బీఆర్‌ఎస్‌పై బురదజల్లడమే లక్ష్యం
- కాళేశ్వరంపై గతంలో మాదిరిగానే మళ్లీ మంత్రి ఉత్తమ్‌కుమార్ ఏకరువు
- రిపోర్ట్‌లో అనుకూల అంశాలకే పరిమితం
- లేని విషయాలను ఆపాదిస్తూ ప్రచారం
- వాస్తవాలను దాచిపెట్టి ఆరోపణలు

హైదరాబాద్, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కారు మరోసారి అక్కసు వెళ్లగక్కింది. గతంలో మాదిరిగానే అడ్డగోలు ఆరోపణలకు దిగింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికనూ వక్రీకరిస్తూ బీఆర్‌ఎస్‌పై బురదజల్లుతున్నది. రిపోర్టుపై ప్రత్యేకంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ సర్కారు కుటిలనీతిని బయటపెట్టుకున్నారు. ఎన్‌డీఎస్‌ఏ ఉటంకించని అవినీతిని కూడా ఆపాదిస్తూ అడ్డగోలు ఆరోపణలకు, అసత్య ప్రచారానికి పూనుకున్నారు. కాళేశ్వరం నిరర్థక ప్రాజెక్టు అని ముద్ర వేసేందుకు మరోసారి › 6వ పేజీలో



## ఎన్డీఎస్ఏ.. ఎన్డీఏ జేబు సంస్థ

- ఎన్డీఎస్ఏ నివేదిక రాజకీయ ప్రేరేపితం
- పోలవరం కూలి ఐదేండ్లయినా అటువైపు కన్నెత్తి చూడని ఎన్డీఎస్ఏ అధికారులు
- బ్లాక్ 7 తిరిగి కట్టడం ద్వారా మేడిగడ్డ బరాజ్‌ను ఉపయోగంలోకి తీసుకురావచ్చు
- రాజకీయాల పేరిట రైతుల గొంతు కోయొద్దు
- మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపాటు

› 6

## కాంగ్రెసోళ్లకే ఇండ్లా?

- మీకు నిరుపేదలు కనిపిస్తలేరా?
- కమిటీలకు నచ్చినట్టు ఎంపిక
- ఆగ్రహంతో రోడ్డెక్కిన ప్రజలు
- పలుచోట్ల అధికారుల అడ్డగింత

› 6



## 'పది' ఫలితాలు నేడే విడుదల

- మధ్యాహ్నం 1గంటకు విడుదల చేయనున్న సీఎం రేవంత్
- గ్రేడింగ్‌తోపాటు మార్కులు

› 3








